మార్మోగిన జగన్ నినాదం..!


చీమకుర్తిలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ


మద్దిపాడులో కేక్ కట్ చేస్తున్న మేరుగు నాగార్జున, వైఎస్సార్ సీపీ నాయకులు

- అట్టహాసంగా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలు
- భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు

సంతనూతలపాడు: జై జగన్ నినాదాలు మార్మోగాయి. ఆ జననేత చేసిన సేవలు ప్రతిధ్వనించాయి. గత ఐదేళ్లపాటు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అందరి నోటా వినిపించాయి. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం వాడవాడలా అట్టహాసంగా వేడుకలు జరిగాయి. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో పార్టీ శ్రేణులు, వైఎస్ అభిమానులు, ప్రజలు పాల్గొని జగన్‌కు జేజేలు పలికారు. కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించింది జగనన్నే : మేరుగు నాగార్జున

ఎలాంటి పక్షపాతం లేకుండా తన హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున కొనియాడారు. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సంతనూతలపాడులో శనివారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి నాయకత్వంలో నిర్వహించిన వేడుకల్లో మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక హైస్కూల్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కేక్ కటింగ్ చేసి ప్రసంగించారు. దేశంలోనే కనీవినీ ఎరుగని రీతిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను విస్మరిస్తున్నారని విమర్శించారు. నేడు రాష్ట్రంలో రైతులు రోడ్డునపడ్డారన్నారు. పేదల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కూటమి ఆరు నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మళ్లీ రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఉందని ప్రజలు అప్పుడే గుర్తించారన్నారు. జగన్ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న దుంపా చెంచిరెడ్డిని అభినందించారు. చీమకుర్తి జవహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 45 మంది రక్తదానం చేశారు. వారిని దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ దంపతులు అభినందించి మేరుగు నాగార్జున చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. ఎంపీపీలు బుడంగుంట విజయ, యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, సర్పంచులు దర్శి నాగమణి, ఎస్.పుల్లయ్య, ఎం.శైలజ, మద్దిపాడు ఎంపీపీ వి.అరుణ కోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బొల్లినేని కృష్ణయ్య, కొండయ్య, పమిడి వెంకటేశ్వర్లు, పి.శ్రీమన్నారాయణ, దుంపా యలమందారెడ్డి, కే సుధాకర్‌రావు, మండవ వెంకటనారాయణ, ఎం.అమర్నాథ్, దుంపా ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేసి దుస్తులు పంపిణీ చేశారు. పలువురు మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ, మండవ సులోచన, ఎంపీటీసీలు కే వెంకటేశ్వరరావు, కే సుబ్బారావు, ఎస్కే రహంతుల్లా, టి.సుజాత, ఎల్.నాగేశ్వరరావు, తన్నీరు మోహనరావు, వల్లపు శ్రీను, టి.శేషిరెడ్డి, మండవ వెంకటనారాయణ, గొడుగు కాలేశా, ఎం.వెంకట్రావు, కే లక్ష్మణ, నాగాంజనేయులు, ఎస్.తిరుమలరావు, జి.శరత్‌బాబు, జి.పాండురంగారావు, సీతమ్మ, బి.నాగేశ్వరరావు, కే కోటేశ్వరరావు, కైలా శేషయ్య, నూకతోటి రాజేష్, ఎస్కే ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో...

మద్దిపాడు: మద్దిపాడులో వైఎస్సార్ సీపీ నాయకులు నిర్వహించిన జగన్ జన్మదినోత్సవంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మేరుగు నాగార్జున పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ముందుగా వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. మద్దిపాడు పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, మోరబోయిన సంజీవరావు, నాయకులు గుడ్లపోతల రవి, పిట్టల ఆంజనేయులు, లక్ష్మీనారాయణరెడ్డి, నల్లూరి మహేష్, బొమ్మల రామాంజనేయులు, నాగమల్లేశ్వరి, ఎంపీటీసీలు మేరుగు పద్మ, బొమ్మలు దేవదాసు, ప్రభాకర్, అన్వేష్, జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, సన్నపురెడ్డి రవణమ్మ, జయమ్మ, రజిని, సంజీవరావు, సింగయ్య, నరేంద్ర, ప్రసన్నాంజిరెడ్డి, సుధాకర్, గద్దె జాలయ్య, మండవ బాలచంద్రమౌళి, డేనియలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో బూచేపల్లి సేవా కార్యక్రమాలు...

చీమకుర్తి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీమకుర్తి మండలంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బూచేపల్లి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్స్ అందించారు. బధిరుల పాఠశాలలో కేక్ కట్‌చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, కంజుల ప్రతాప్‌రెడ్డి, తప్పెట బాబూరావు, పాలపర్తి వెంకట్రావు, పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, బడే అయ్యపరెడ్డి, సోమా శేషాద్రి, గంగిరెడ్డి సుందర రామిరెడ్డి, మన్నం శ్రీధర్, మేకల యల్లయ్య, తెల్ల మేకల గాంధీ, షేక్ బాషా, పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు. వైఎస్ భారతి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, రాజసులోచన చేతుల మీదుగా చీమకుర్తిలోని ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

పాఠశాల విద్యార్థులకు చేయూత...

చీమకుర్తి రూరల్: వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా చీమకుర్తి మండలంలోని కూనంనేనివారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, మిఠాయిలు అందజేసారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేమా అశ్వని సురేష్, హెడ్ మాస్టర్, టీచర్లు, ఎర్రగుంట్ల వసంతరావు, పేరాబత్తిన పేరయ్య, మోహన్‌రావు, నారాయణ, చీదర్ల శేషు, బుట్టి సాల్మన్, బాలకోటయ్య, వేమా గోవింద్, పాలడుగు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బండ్లమూడిలో...

బండ్లమూడి గ్రామంలో మాజీ ప్రెసిడెంట్ యన్నం శేషురెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ యన్నం విజయలక్ష్మి, సర్పంచ్ దేవరపల్లి వెంకటలక్ష్మి రామారావు, ఉపసర్పంచ్ గోపిరెడ్డి పద్మ ఓబులరెడ్డి, బొడ్డపాటి హరిబాబు, చీదర్ల శేషు, వెంకటరెడ్డి, ప్రసాదరెడ్డి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో...

చీమకుర్తి మండలంలోని ఇలపావులూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రంగసాయిపురంలో బూత్ కన్వీనర్లు కేక్ కట్ చేశారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. తిమ్మసముద్రం గ్రామంలో జగన్ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మాచవరం, ఒమ్మెవరం, ఈదుమూడి గ్రామాల్లో యువత కేక్ కట్ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొంజేటి సురేష్, కందుల డానియేలు, పాలపర్తి ప్రవీణ్, యాదాల నాగరాజు, పెంట్యాల శ్రీను, కనుమూరి వంశీ, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

జననేతకు నీరాజనాలు


ఒంగోలులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చుండూరు రవిబాబు, నాయకులు

- ఒంగోలులో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ఒంగోలు సిటీ: జనహృదయనేత, రైతు బాంధవుడు, అక్కాచెల్లెళ్ల ఆత్మబంధువు, వృద్ధుల పెద్దకొడుకు, అందర్నీ నవ్వుతూ పలకరించే మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఒంగోలు నగరంలో ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వైఎస్సార్ సీపీ శ్రేణులు కేక్ కట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఒంగోలులోని మాతాశిశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు కట్ చేశారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. లీగల్ సెల్ అధ్యక్షుడు నగరికంటి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు ఇనకొల్లు వెంకటేశ్వర్లు, కె.వి.కృష్ణారెడ్డి, బి.సురేంద్రచక్రవర్తి, మాజీ అధ్యక్షులు స్వామిరెడ్డి, సభ్యులు, న్యాయవాదులు దర్శాసి హరిబాబు, సంపత్‌కుమార్, రామిరెడ్డి, సూర్య, మహిళా న్యాయవాదులు గాయం సావిత్రి, పద్మలత పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు ముళ్లంగి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు వెంకటేశ్వరకాలనీలో డెఫ్ అండ్ డెమ్ స్కూల్లో మిక్సీ, పండ్లు పంపిణీ చేశారు. 45వ డివిజన్ కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పల్నాటి రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో బ్లైండ్ స్కూల్లో అన్నదానం చేశారు. 44వ డివిజన్ నాయకుడు మాల్యాద్రిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కో ఆప్షన్ సభ్యుడు రషీదా నాగూర్, 33వ డివిజన్ అధ్యక్షుడు పందింటి కాశీరావు ఆధ్వర్యంలో ముంగమూరు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు ఆధ్వర్యంలో గోరంట్ల సినిమా థియేటర్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చుండూరు రవిబాబు ప్రారంభించారు.

ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, కార్పొరేటర్లు ఇమ్రాన్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు బొట్ల రామారావు, చావలి శివ, ఆళ్ల రవీంద్రరెడ్డి, కరుణాకర్, కోడూరి కిషోర్, పిగిలి శ్రీనివాసరావు, వెన్నపూస వెంకటరెడ్డి, సాగర్, నాగూర్ మీరా, భూమిరెడ్డి రమణమ్మ, బత్తుల ప్రమీల, వడ్లమూడి వాణి, గోనెల మేరీ కుమారి, దేవరకొండ ప్రసన్న, వద్ది శ్రీనివాస్, మీరావలి, బడుగు ఇందిర, తిరుమలరెడ్డి, కఠారి ప్రసాద్, నరాల రమణారెడ్డి, బుజ్జి, ఆనం శ్రీనివాసరెడ్డి, నరసింహ, మధుసూదన్‌రెడ్డి, జేమ్స్ మాసపల్లి రాజేష్, జానకిరామిరెడ్డి, హౌసింగ్‌బోర్డు చిన్న, మేళం మధు, జయరామిరెడ్డి, నరసింహారెడ్డి, ఫణిదపు సుధాకర్, కాశిరెడ్డి, మహానందరెడ్డి, కఠారి సంజీవ్, భాస్కర్, తమ్మిశెట్టి కిషోర్, ఆర్టీసీ వెంకటరావు, శ్రీహరి, నల్లమలపు కోటి, సురేష్‌బాబు, చక్రపాణి, దుర్గా, పాలపర్తి సుబ్బారావు, రాము, జిలానీ బాషా, తోటపల్లి రవి, గోనెల శివకుమార్, సాయినాథ్, దేవా, కొప్పోలు ప్రభాకర్, వెంకటరామిరెడ్డి, కాశీయాదవ్, మేడికొండ అంకబాబు, అల్లారెడ్డి, సాధం విజయలక్ష్మి, కోటియాదవ్, ఏడుకొండలు, ఉదయగిరి కృష్ణ, కమ్మ సురేష్, రాజు, సుబ్బారావు, విక్టర్‌పాల్, తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చుండూరు రవిబాబు, డివిజన్ అధ్యక్షులు


మాతాశిశు వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న చుండూరు రవిబాబు

కొత్తపట్నంలో 500 మంది మహిళలకు చీరల పంపిణీ

కొత్తపట్నం: తండ్రికి తగ్గ తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు అన్నారు. జగన్ జన్మదినోత్సవాన్ని శనివారం కొత్తపట్నంలోని కళామందిర్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జగన్ జన్మదిన కేక్‌ను చుండూరి రవిబాబు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద చేతుల మీదుగా కట్‌చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ జగన్ చేసినట్లు దేశంలో ఏ ఒక్క నాయకుడూ సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సచివాలయాలు, వలంటీర్ల ద్వారా పేద ప్రజలకు ఇంటికే సేవలందించి గ్రామస్వరాజ్యం తీసుకొచ్చారని కొనియాడారు. అనంతరం 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కొత్తపట్నం, అల్లూరు, ఈతముక్కల, కె.పల్లెపాలెం, మడనూరు, పాదర్తి, ఆలూరు, గాదెపాలెం, గుండమాల, గమళ్లపాలెం, సంకువారిగుంట, పాదర్తి, రంగాయపాలెం, మోటుమాల గ్రామాల్లోనూ జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జెడ్పీటీసీ సైకం లక్ష్మీశారద, ఈతముక్కల మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు విశ్వనాథపల్లి ఆనంద్‌రావు, పూనూరి మాధవి, కారాని జయరావు, కోడూరి గోపి, నంబూరి సూర్యనారాయణ, గాలి ముసలారెడ్డి, ఎంపీటీసీలు ఎం.శాంతారావు, నాయకులు వీరేపల్లి రామచంద్రారెడ్డి, తంబి కాంతారావు, తంబి వెంకటేశ్వర్లు, గొరవరపు శివాజీ, ముట్టే కోటేశ్వరరావు, తంబి వెంకటేష్, గాలి ముసలారెడ్డి, ద్వారం మురళి, శైలేష్, రాజగోపాల్‌రెడ్డి, గాదె కోటిరెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.


కొత్తపట్నంలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న చుండూరి రవిబాబు, లంకపోతు అంజిరెడ్డి, సైకం లక్ష్మీశారద


చీమకుర్తి బధిరుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ


కూనంనేనివారిపాలెంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న యద్దనపూడి శ్రీనివాసరావు, పమిడి వెంకటేశ్వర్లు, వేమా శ్రీనివాసరావు


ఉప్పుగుండూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సంతనూతలపాడులో కేక్ కట్ చేసి మాట్లాడుతున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున


రంగసాయిపురంలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్ సీపీ బూత్ కన్వీనర్లు


చీమకుర్తి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, రాజసులోచన

క్లుప్తంగా...

క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్న జేసీ

మద్దిపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ పాల్గొని చెత్తను ఊడ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడో శనివారం కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అధికారులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జేసీ తెలిపారు. అందులో భాగంగా మద్దిపాడు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు. ఎంపీడీవో వి.జ్యోతి, తహసీల్దార్ సృజన్ కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సంతనూతలపాడులో...

సంతనూతలపాడు: సంతనూతలపాడులో ఎంపీడీవో డి.సురేష్‌బాబు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఎస్.ప్రతాప్‌కుమార్, పంచాయతీ సిబ్బంది క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో చెత్తా చెదారం శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు.

నాగులుప్పలపాడులో...

నాగులుప్పలపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్యంపై ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీఓ వై.మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ

సంతనూతలపాడు: స్థానిక రజకవాడలోని సచివాలయాన్ని సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిష్టర్‌ను తనిఖీ చేసి విధులకు ఆలస్యంగా వచ్చిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి ఎస్.ప్రతాప్‌కుమార్ ఉన్నారు.

రెవెన్యూ సదస్సుకు 18 అర్జీలు

సంతనూతలపాడు: మండలంలోని మాచవరం గ్రామంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 18 అర్జీలు దాఖలయ్యాయి. తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడారు. మద్దులూరు సర్పంచ్ ఎం.శైలజ అమర్నాథ్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్కే మాబు సుభానీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రామ్‌తేజ, వీఆర్‌ఓ కే హనుమంతరావు, కంప్యూటర్ ఆపరేటర్ ఐ.నాగేశ్వరరావు, సర్వేయర్ బ్రహ్మేంద్ర, మండల ఎండోమెంట్ ఇన్‌చార్జ్ మద్దినేని శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తిమ్మసముద్రంలో...

నాగులుప్పలపాడు: మండలంలోని తిమ్మసముద్రంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ పాల్గొని భూ సమస్యలపై రైతుల నుంచి అర్జీలు స్వీకరించి మాట్లాడారు. గ్రామ సర్పంచ్ కంచర్ల సాల్మన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

ఒంగోలు సిటీ: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా డీఎస్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జిల్లా స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.కళ్యాణి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు 23వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కుసుమకుమారి, కె.రాణి, పద్మ,సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఒంగోలు టౌన్: నగరంలోని బాలాజీ నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డీఆర్‌ఆర్‌ఎం జెడ్పీ హైస్కూల్లో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రాం పథకంలో భాగంగా విద్యార్థుల బరువు, ఎత్తు, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 40 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో ఆరుగురికి కంటి సమస్యలు, దంత సమస్యలు, చర్మవ్యాధులు, రక్తహీనతను గుర్తించారు. వీరిని జిల్లా బాల భవిత కేంద్రానికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ భగీరథి, డాక్టర్ సాయిసంతోష్, హెచ్‌ఎం పి.వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

స్టాఫ్ అండ్ వర్కర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు టౌన్: ఏపీ పీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పెళ్లూరి శ్రీనివాసరావు, దాసరి మల్లికార్జునరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఫెడరేషన్ పదో జిల్లా మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. జిల్లాలోని 5 డిపోల నుంచి 24 మందితో కమిటీ ఏర్పడింది. గౌరవాధ్యక్షునిగా గంటినపల్లి శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా షేక్ మీరావలి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ పీరా వలి, కోశాధికారిగా పి.బ్రహ్మయ్యలతో పాటుగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

డిగ్రీ కళాశాలలో శక్తి ఆదా వారోత్సవాలు

ఒంగోలు సిటీ: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శక్తి ఆదా వారోత్సవాల చివరి రోజు సందర్భంగా శనివారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.కళ్యాణి, డాక్టర్ ఇందిరా, పి.కుసుమకుమారి, ఎం.శ్రీనివాసులు, కె.రాణి, ఎం.పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆట స్థలం పరిశీలన

చీమకుర్తి రూరల్: మండలంలోని కూనంనేనివారిపాలెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆటస్థలాన్ని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీటీసీ వేమా అశ్విని సురేష్, హెచ్‌ఎం, స్థానికులు శనివారం పరిశీలించారు. ఆటస్థలం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

విద్యార్థులకు పోటీలు

సంతనూతలపాడు: జాతీయ వినియోగదారుల దినోత్సవంలో భాగంగా శనివారం మండల స్థాయిలో విద్యార్థులకు స్థానిక హైస్కూల్లో వివిధ పోటీలు నిర్వహించారు. సంతనూతలపాడు హైస్కూల్ విద్యార్థులు ప్రియాంక, శ్రీనివాసులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండలంలోని చిలకపాడు హైస్కూల్ విద్యార్థులు సాహిత్య, మేఘన ప్రతిభ చూపారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఉమామహేశ్వరి, మ్యాథ్స్ టీచర్ మాధవీలత పోటీలను పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు చెంచయ్య, పద్మకుమారి, సాంబశివరావు, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలోకి వెళ్లరాదని తహసీల్దార్ ఆదేశాలు

మద్దిపాడు: మండలంలోని దొడ్డవరం గ్రామం బీసీ కాలనీలో స్థల వివాదం నేపథ్యంలో ఆ స్థలంలోకి ఎవరూ వెళ్లకుండా తహసీల్దార్ సృజన్ కుమార్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇరువర్గాల ఘర్షణతో పోలీసులు అక్కడకు చేరుకుని తహసీల్దార్‌కు సమాచారం అందించారు. ఇరువర్గాలు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో హాజరుకావాలని ఆదేశించారు.

వరిలో మెళకువలు పాటించాలి

నాగులుప్పలపాడు: రైతులు వరి సాగులో మెళకువలు పాటించాలని వ్యవసాయాధికారి పి.వెంకట్రావు సూచించారు. శనివారం నాగులుప్పలపాడు మండలంలోని వినోదరాయునిపాలెంలో రైతులతో కలిసి వరి పొలాలను పరిశీలించారు. రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

మెప్మా కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ఒంగోలు టౌన్: స్థానిక మెప్మా జిల్లా కార్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ పాల్గొని ప్రసంగించారు. ఇండియన్ పోస్టల్ సర్వీసెస్ సీనియర్ సూపరింటెండెంట్ ఎండీ జాఫర్ సాదిక్, ఉపదేశకులు రెవరెండ్ డి.అషేర్‌పాల్, ఎం.బ్రహ్మయ్య, కె.రవివర్మ, మెప్మా జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు జి.భారతి, ఏఓ డేవిడ్ వినీల్, టీఈలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

మద్దిపాడు: మండలంలోని సీతారాంపురం, మద్దిపాడు అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ హేనసుజన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు.

వైభవంగా గోదాదేవి నగరోత్సవం

చీమకుర్తి: ధనుర్మాసం తిరునక్షత్రం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి శనివారం వైభవంగా నగరోత్సవం నిర్వహించారు. చీమకుర్తి హరిహరక్షేత్రంలోని గోదాదేవికి బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుంచి హరిహరక్షేత్రం వరకు నిర్వహించిన నగరోత్సవంలో వందలాదిగా భక్తులు పాల్గొన్నారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులైన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి, శిద్దా సుధీర్ దంపతుల సమక్షంలో అమ్మవారికి సారె సమర్పించారు.

ముగిసిన ఆటల పోటీలు

ఈతముక్కల (కొత్తపట్నం): ఈతముక్కలలోని మహిళా పాలిటెక్నిక్ కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన జిల్లా స్థాయి ఆటల పోటీలు శనివారంతో ముగిసాయి. 7 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న సుమారు 220 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈతముక్కల విద్యార్థినులు ఓవరాల్ గేమ్స్, స్పోర్ట్స్‌లో చాంపియన్లుగా నిలిచారు. వివిధ విభాగాల్లో విజేతలకు కాలేజీ ప్రిన్సిపాల్ ఏసుప్రసాద్‌రావు ప్రశంస పత్రాలు అందజేశారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఒంగోలు టౌన్: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీసు కళ్యాణ మండపంలో పోలీసు సిబ్బంది ధ్యానం చేశారు. ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు పాల్గొని మాట్లాడారు. అపెక్స్ బాడీ మెంబర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో...

చీమకుర్తి: స్థానిక వాసవీ కల్యాణ మండపంలో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. స్థానికులకు ధ్యానం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. రామచంద్రమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిషన్ నిర్వాహకుడు హరిప్రసాద్, చలువాది బదరీనారాయణ, నూనె సుబ్రహ్మణ్యం, శిద్దా నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

గుండ్లాపల్లిలో...

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో పీడీ మాధవి అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.